నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 324 | ఆదివారం, 19 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-







## 20న జగిత్యాలలో.. ప్రజా ఆశీర్వాద సభ



హాజరుకానున్న గులాబీ బాస్ కేసీఆర్

ఈ సభలోనే బీఆర్ఎస్‌లో చేరనున్న జీవన్ రెడ్డి

ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన కేటీఆర్, హరీశ్ రావు

3

## కళ్లలో కారం కొట్టి.. ఆపై గొంతు నులిమి

### ఐదేళ్ల చిన్నారి హత్య

సఖ్యతకు అడ్డొస్తున్నాడనే ఘాతుకం

కామారెడ్డిలో దారుణం

నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

3

## వీధి వ్యాపారులపై.. బుల్డోజర్ల పంజా

ప్రత్యామ్నాయం చూపకుండానే కూల్చివేతలు

శనివారం వస్తే చాలు చిరు వ్యాపారులకు గుబులు

సీఎం ఆదేశించినా ఖాతరు చేయని అధికారులు

పాదచారుల కోసమే ఈ తొలగింపులన్న గ్రేటర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్

2

## కామన్‌వెల్త్ సెక్రటేరియట్‌తో మాజీ ఎంపీ సంతోష్‌కుమార్

లండన్‌లో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక బృందం భేటీ

ఎక్స్‌లో వివరాలు తెలిపిన సంతోష్‌కుమార్

5



## ప్రపంచ దేశాలకు.. గ్రీన్ చాలెంజ్ పాఠాలు

### జీఐసీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తాం

భారతదేశంలో పర్యావరణ విప్లవాన్ని సృష్టించిన 'గ్రీన్ ఇండియా చాలెంజ్' (జీఐసీ) పాఠాలు ప్రపంచ దేశాలకు బోధిస్తామని మాజీ ఎంపీ, ఇగ్నైటింగ్‌మైండ్స్ ఛైర్మన్ జోగినపల్లి సంతోష్‌కుమార్ తెలిపారు. 'వసుధైక కుటుంబం' అనే భావనతో భారత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుందని, జీఐసీ మోడల్‌ను అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. పర్యావరణ పునరుద్ధరణలో ప్రజల భాగస్వామ్యమే తమ విజయ రహస్యమని చెప్పారు. లండన్‌లోని గ్లోబల్ సౌత్‌లోని కామన్‌వెల్త్ సెక్రటేరియట్‌లో సంతోష్‌కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం అక్కడి ఉన్నతాధికారులతో సమావేశమైంది.

వాస్తవ తెలంగాణ :

## కాల్పు విరమణ గడువు పొడిగించం




**వాస్తవ తెలంగాణ :** ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త వార్నింగ్ ఇచ్చాడు. కాల్పుల విరమణ గడువు పొడిగించేది లేదని స్పష్టం చేశాడు. ఈ నెల 21లోపు ఇరాన్ ఒప్పందం చేసుకోవాలన్న ట్రంప్ ఆదేశించాడు. హర్మూజ్ జలసంధి దిగ్బంధాన్ని కొనసాగిస్తామని ట్రంప్ ప్రకటించాడు. యుద్ధం మొదలైనప్పటి నుంచి మూసి ఉంచిన హర్మూజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా తెరిచింది. కాల్పుల విరమణ ముగిసేదాకా వాణిజ్య నౌకలు అందులో రాకపోకలు సాగించొచ్చని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. ఈ పరిణామాన్ని స్వాగతించిన ట్రంప్ ఇరాన్ ఒప్పందం కుదిరేదాకా ఇరాన్ దిగ్బంధనాన్ని మాత్రం తాము ఉపసంహరించుకోబోమని స్పష్టం చేశారు. అలా అయితే హర్మూజ్ ను మళ్లీ మూసివేస్తామంటూ ఇరాన్? వార్నింగ్ ఇచ్చింది.ఇరాన్ ఒప్పందం కుదరకపోతే కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించకపోవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. కాల్పుల విరమణ గడువులోగా ఒప్పందం కుదురుతుందా లేదా అనే దానిపై నిర్ణయం ఆధారపడి ఉంటుందని అన్నారు. మళ్లీ బాంబులు వేయడం ప్రారంభించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో హర్మూజ్ జలసంధి దగ్గర అమెరికా నౌకల మోహరింపు కొనసాగుతోంది. హెలికాప్టర్లు, ఫైటర్ జెట్స్ నిరంతర పహారా కాస్తున్నాయి. అరేబియా సముద్రంలో యూఎస?టస్ మైఖేల్ మర్ఫీ గస్తీ కొనసాగుతోంది. ఇప్పటివరకు 21 ఆయిల్ షిప్‌లను దారి మళ్లించామని అమెరికా ప్రకటించింది. యూఎస్ఎస్ అబ్రహాం లింకన్, యూఎస్ఎస్ డెల్‌బర్ట్ బ్లాక్‌తో అమెరికా నిఘా ఉంచింది. హర్మూజ్ దగ్గర 10వేల మంది అమెరికా సైనికులు పహారా కాస్తున్నారు.

## ప్రధాని మోదీ సంచలన ట్వీట్!

న్యూఢిల్లీ :**వాస్తవ తెలంగాణ :** భారత పార్లమెంటు చరిత్రలో ఈరోజు అత్యంత కీలకమైన ఘట్టం ఆవిష్కృతం కానుంది. లోక్‌సభలో మరో కొద్ది గంటల్లో మూడు చారిత్రాత్మక బిల్లులపై ఓటింగ్ జరగనుంది. నేడు సాయంత్రం 4 గంటలకు డీలిమిటేషన్ బిల్లు, నారీశక్తి వందన బిల్లుతో పాటు 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.ఈ కీలక ఓటింగ్ తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా సభ్యులకు ఒక బహిరంగ విజ్ఞప్తి చేస్తూ ఆసక్తికర ట్వీట్ చేశారు. దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ నిరీక్షణకు తెరదించుతూ, నిర్ణయాధికారాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించే 'నారీ శక్తి వందన్ అధినియం'పై పార్లమెంటులో సుదీర్ఘ చర్చ ముగిసిందని ఆయన పేర్కొన్నారు.సభ్యుల అపోహలన్నింటినీ ప్రభుత్వం తార్కిక వివరణలతో ఇప్పటికే తొలగించిందని ప్రధాని స్పష్టం చేశారు. దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల హక్కులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని ఆయన గుర్తు చేశారు.

## రాజ్యాంగం మార్చేందుకు మోదీ కుట్ర

### అందుకే బిల్లులను అడ్డుకున్నాం

మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ అమలుకు యత్నం

చిన్న చిన్న సవరణలతో మహిళా బిల్లు మళ్లీ పెట్టండి

సోమవారమే మళ్లీ మహిళా బిల్లు ఒక్కటే ప్రవేశపెట్టాలి

ఇండి కూటమి మద్దతిస్తుంది.. దక్షిణాది సపోర్టు చేసేలా నేను చూస్తా

ఢిల్లీలో మీడియాతో స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

6

మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. ఢిల్లీలో శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. కావాలనే వేర్వేరు బిల్లులను ఒకేసారి తెచ్చి.. మహిళా రిజర్వేషన్ బిల్లుకి లింక్ పెట్టడం తప్పుడు నిర్ణయం అని రేవంత్ రెడ్డి అన్నారు.

వాస్తవ తెలంగాణ :



## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్

3

ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కుమారస్వామికి సీఎం రేవంత్‌రెడ్డి వినతి

ఢిల్లీలో కేంద్రమంత్రితో ప్రత్యేకంగా భేటీ

స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమ ఏర్పాటుకు అభ్యర్థన

- శనివారం వస్తే చాలు చిరు వ్యాపారుల గుండెల్లో గుబులు
- ముఖ్యమంత్రి ఆదేశించినా ఖాతరు చేయని అధికారులు
- పాదచారుల కోసమే ఈ తొలగింపులన్న గ్రేటర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్



# వీధి వ్యాపారులపై.. బుల్డోజర్ల పంజా

## ప్రత్యామ్నాయం చూపకుండానే కూల్చివేతలు

**వాస్తవ తెలంగాణ :** గ్రేటర్ హైదరాబాద్ లో బుల్డోజర్ల చప్పుడు అక్రమార్కుల్లోనే కాదు వీధి వ్యాపారుల గుండెల్లోనూ దడ పుట్టిస్తోంది. ఫుట్ పాత్ ల ఆక్రమణలపై హైదరాబాద్ లోని మూడు మున్సిపల్ కార్పొరేషన్లు ముప్పేట దాడి చేస్తున్నాయి. ప్రతి శనివారం స్పెషల్ డ్రైవ్ పేరుతో నిర్వహిస్తోన్న ఈ కూల్చివేతల పరంపరతో వేలాది మంది వీధి వ్యాపారుల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. తాజాగా రాజేంద్రనపగర్‌లోని ఆరాంఘర్ ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగింపు శనివారం ఉదయం గ్రేటర్ అధికారులు చేపట్టారు.. ఈరోజు అక్రమణలు తొలగిస్తామని ముందే ఈ చిరు వ్యాపారులకు నోటీస్ ఇచ్చామని, ఈ క్రమంలోనే ఆక్రమణలు తొలగిస్తున్నామంటూ చెబుతున్నారు.

### హైకోర్టు ఉత్వర్వుల మేరకే..

''ఫుట్ పాత్ ఆక్రమణ తొలగింపు అనేది ప్రతి శనివారం చేస్తాం. ఫుట్ పాత్‌పై బిజినెస్ చేస్తున్న దుకాణాలను తప్పకుండా తీసేస్తాం. వీధి వ్యాపారులకు మాత్రం ప్రత్యామ్నాయం చూపించి ఆక్రమణలను తొలగిస్తాం. ఈ కూల్చివేతలు ఫుట్ పాత్‌పై నడిచే వారి సేఫ్టీ కోసం చేస్తున్నాం. దీనికి హైకోర్టు కూడా ఉత్తర్వులు ఇచ్చింది''

ఆర్వీ కర్ణన్, జీహెచ్ఎంసీ కమిషనర్

### ముఖ్యమంత్రి చెప్పినా..

అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు క్షేత్రస్థాయిలో అధికారులు చేపడుతున్న చర్యలకు ఏ మాత్రం పొంతన లేదనడానికి ఈ దృశ్యాలే నిదర్శనం. నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంలో భాగంగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై దృష్టి సారించిన ప్రభుత్వం, అంచెలంచెలుగా వాటిని తొలగించాలని నిర్ణయించింది. అదే సమయంలో బతుకుదెరువు కోసం ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ఇబ్బంది తలెత్తకుండా వారికి ప్రత్యామ్నాయం చూపించి, ఆక్రమణలను తొలగించాలని సీఎం ఆదేశించారు. ఆ ఆదేశాలను బుట్టదాఖలు చేస్తూ హైకోర్టు ఉత్తర్వుల పేరుతో ప్రధాన రహదారుల్లో కాకుండా వీధుల్లోని చిరు వ్యాపారులపై జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ అధికారులు తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులతో కలిసి ప్రతి శనివారం ఫుట్‌పాత్‌లపై ఉన్న వీధి వ్యాపారుల దుకాణాలు, షెడ్లను నేలమట్టం చేస్తూ వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారు.

### ఒక్కరోజే 798 దుకాణాలు, డబ్బాల తొలగింపు

నగరంలో ఏళ్ల తరబడి ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారం చేస్తూ జీవిస్తున్న వారి ఆవేదన మాటల్లో వర్ణించలేనిది. ఉన్నఫలంగా వారి జీవనోపాధిని దెబ్బ తీస్తే ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ప్రధాన రహదారుల్లో లేని ట్రాఫిక్ సమస్య వీధుల్లో ఎలా వస్తుందని నిలదీస్తున్నారు. తమకు జరిగిన అన్యాయానికి ఎవరు బాధ్యత వహిస్తారని ఘాటుగా నిందిస్తున్నారు. ఏప్రిల్ 4 నుంచి ట్రై కార్పొరేషన్ల పరిధిలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై విరుచుకుపడుతున్న అధికారులు, జీహెచ్ఎంసీ పరిధిలో ఒక్కరోజే 798 దుకాణాలు, డబ్బాలను తొలగించారు.

### ట్రాఫిక్ పోలీసుల సహకారంతో..

మియాపూర్, కూకట్‌పల్లి, శ్రీనగర్ కాలనీ, ఎంజీ మార్కెట్ ఇలా చాలా ప్రాంతాల్లో ఫుట్‌పాత్ ఆక్రమణలపై దృష్టి సారించిన మున్సిపల్ ఉన్నతాధికారులు స్థానిక ట్రాఫిక్ పోలీసుల సహకారంతో బుల్డోజర్లతో విరుచుకుపడుతూ దుకాణాలను ధ్వంసం చేస్తున్నారు. కూల్చివేసి 11 రోజులు గడిచినా, ఫుట్‌పాత్‌లపై ధ్వంసమైన శిథిలాలను తొలగించడంలో మాత్రం అడుగడుగునా నిర్లక్ష్యమే కనిపిస్తోంది. ఆక్రమణలు తొలగించి పాదచారుల హక్కులను కాపాడుతున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ హక్కులు ఎక్కడా కనిపించడం లేదు.

### నగరంలో 4,133 ఆక్రమణలు

గతంలో జరిపిన సర్వే ప్రకారం నగరంలోని దాదాపు 127 కిలోమీటర్ల పొడవైన 48 ప్రధాన రహదారుల వెంట సుమారు 4,133 ఆక్రమణలను అధికారులు గుర్తించారు. ఇటీవల జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ షేక్‌పేట నుంచి మాసబ్‌ట్యాంక్ రోడ్డును పరిశీలించారు. అక్కడి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు రోడ్డుకు ఇరువైపులా 7 కిలోమీటర్ల మేర ఆక్రమణలను తొలగించాలని నిర్ణయించారు. ఇప్పటికే నగరంలోని కీలక ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగిస్తున్న అధికారులపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.




# విగ్నేశ్వర ఆలయ నిర్మాణానికి రూ.1,50,000 విరాళం - సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** జిన్నారం పురపాలక సంఘం పరిధిలోని సోలక్‌పల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ విగ్నేశ్వర ఆలయ నిర్మాణానికి సిజిఆర్ సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ. 1,50,000 విరాళం అందజేశారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. దైవాలయ నిర్మాణం పుణ్యకార్యంగా భావించి భక్తి భావంతో ఈ విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో విగ్నేశ్వర స్వామి ఆలయం నిర్మాణం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శాంతవర్మరెడ్డి, కృష్ణ గౌడ్, దాసరినరేందర్ రెడ్డి, కురుమ శేఖర్, వై.శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.


# సచివాలయంలో మంత్రి గడ్డం వివేక్ ని కలిసిన కాట శ్రీనివాస్ గౌడ్

**అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ**



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామిని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా స్థానిక మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ఇతర ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారు హామీ ఇచ్చారు. ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# శ్రీ మహాత్మ గురు బసవేశ్వరా 893వ జయంతి ఉత్సవాలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో జిల్లావాప్తిగా శ్రీ విశ్వ గురు మహాత్మ బసవేశ్వరా 893వ జయంతి ఉత్సవాలు ఈ నెల 20 వ తేది సోమవారం రోజున,అధికారికంగా నిర్వహించాలని జిల్లా హెడక్వార్టర్, మున్సిపాలిటీ, మండలం కేంద్రాలలో అధికారులు నిర్వహించాలని కోరారు,జిల్లా గౌరవ సలహాదారులు,మాజీ ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాశ్ మాట్లాడుతూ శ్రీ మహాత్మ గురు బసవేశ్వరుడు 12వ శతాబ్దంలో వెలుగొందిన మహానుభావుడు, గొప్ప సామాజిక సంస్కర్త మరియు తత్వవేత్త. ఆయన సమ సమానత్వానికి ప్రతీకగా నిలిచి, కులవ్యవస్థ అంటరానితనం అనే అంధకారాన్ని తొలగించడానికి ధైర్యంగా పోరాడారు.కాయకమే కైలాసం వర్క్ ఇస్ వర్క్ షాప్ అనే మహాసూత్రంతో శ్రమకు గౌరవం ఇచ్చి, ప్రతి మనిషి సమానుడనే భావనను సమాజంలో నాటారు.అనుభవ మంటపం ద్వారా జ్ఞానం, ధర్మం, న్యాయం ప్రసారం చేసి సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారు. ఆ కాలం లోనే మహిళలకు సమానత్వం వర్తింప చేసి అయన నిర్మించిన పార్లమెంట్ లొ మహిళలకు ప్రథమ స్థానం కలిపించిన గొప్ప మహానుభావులు.ఆయన బోధనలు ఈ రోజుకీ కోట్ల మందికి స్ఫూర్తిగా నిలుస్తూ, సమానత్వం మరియు మానవత్వానికి చిరస్మరణీయ చిహ్నంగా నిలిచాయి అన్నారు.

# మరోసారి మానవతను చాటిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి మమత రాజు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోసొంత నిధులతో కబ్రస్తాన్‌లో బోరుబావి వేహించిన12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు సదాశివపేటపట్టణంలోని పాత పెరుమాళ్ళ ఆలయ సమీపంలో జాతీయ రహదారి 65 వద్ద గల ముస్లిం సోదరులకు చెందిన కబ్రస్తాన్ ప్రాంగణంలో చాలా రోజుల నుండి నీటి సమస్య ఉందని, వారు పులిమామిడి రాజును కలిసి చెప్పిన వెంటనే కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు స్పందించి తనసొంత నిధులతో బోరుబావిని వేయించి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించారు. కబ్రస్తాన్‌కు వచ్చే ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా ఈ బోరు బావి ఉపయోగ పడుతుందన్నారు. ఈ నూతన బోరుబావి ఏర్పాటుతో ప్రస్తుతం అక్కడికి వచ్చే ప్రజలకు మంచి నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానికులు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు సేవాభావాన్ని అభినందిస్తూ, ప్రజల సమస్యలపై చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని వారిని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కబ్రస్తాన్ కమిటీ సభ్యులు అక్బర్ హుస్సేన్, మక్సుద్, మహమ్మద్ ఫయాజ్, సర్వర్, అన్వర్, పర్వేజ్, హాజీ పటేల్, హర్షద్, రఫీ, జబ్బార్ మరియు పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ కుమారుడి మృతి పట్ల ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంతాపం





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం బొబ్బిలి బ్రహ్మ గ్రామంలోతెలంగాణఉద్యమకారుడు బీరయ్య యాదవ్ పెద్ద కుమారుడు అరవింద్ యాదవ్ 17-04-2026 న మరణించారు. ఈ విషాద వార్త తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బొబ్బిలిగామా గ్రామానికి వెళ్లి బీరయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అరవింద్ యాదవ్ మృతి పట్ల స్థానిక నాయకులు కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

# బయ్యారంలో.. గ్రీన్ స్టీల్ ప్లాంట్

- ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కుమారస్వామికి సీఎం వినతి
- ఢిల్లీలో కేంద్రమంత్రితో రేవంత్ రెడ్డి భేటీ
- స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమ ఏర్పాటుకు అభ్యర్థన



**వాస్తవ తెలంగాణ :** బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ (ఉక్కు పరిశ్రమ) ఏర్పాటు చేయాలని ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ఉక్కు కొరత తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు కలుగుతుందని తెలిపారు. ఢిల్లీలో కుమారస్వామి, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మలతో ముఖ్యమంత్రి శనివారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్-2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం కేంద్ర మంత్రులకు వివరించారు.

### కేంద్ర మంత్రులకు సీఎం విన్నపం

తెలంగాణలో పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులను సీఎం కోరారు. అందుబాటులో ఉన్న సాంకేతికత, భారీ పరిశ్రమలు, పారిశ్రామిక ఉత్పత్తికి ఉన్న అనుకూలతల వలన దేశ పారిశ్రామిక ఉత్పత్తి లక్ష్యాలకు హైదరాబద్ కేంద్రంగా నిలవగలదని కేంద్ర మంత్రులకు సీఎం వివరించారు. హైదరాబాద్‌లో హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్, ఆటో, రక్షణ రంగాలకు అవసరమైన ఉత్పత్తుల తయారీ పరిశ్రమలు, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

### ఆధునిక పరికరాల తయారీకి ప్రత్యేక పార్క్

అలాగే మెషిన్ టూల్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక పరికరాల తయారీకి ప్రత్యేక పార్క్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులకు సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌ను 2034 నాటికి కాలుష్యం లేని నగరంగా మార్చే లక్ష్యంతో వాహనాలను ఈవీలుగా మార్చేందుకు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆధునిక పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్పే జాతీయ స్థాయి సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులకు సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ ప్రత్యేక కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

# 20న జగిత్యాలలో.. ప్రజా ఆశీర్వాద సభ

- హాజరుకానున్న గులాబీ బాస్ కేసీఆర్
- ఈ సభలోనే బీఆర్ఎస్‌లో చేరనున్న జీవన్ రెడ్డి
- ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన కేటీఆర్, హరీశ్ రావు



**వాస్తవ తెలంగాణ :** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఈ నెల 20న జగిత్యాలలో 'ప్రజా ఆశీర్వాద సభ' నిర్వహించనున్నారు. ఈ సభ ఏర్పాట్లలో బీఆర్ఎస్ కీలక నేతలు బిజీబిజీగా ఉన్నారు. స్థానిక నేతలు దగ్గరుండి సభ ఏర్పాట్లు చేయిస్తున్నారు. ఈ సభలోనే సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. గులాబీ బాస్ కేసీఆర్ స్వయంగా ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించన్నారు. ఇది ఇలా ఉంటే ఈ ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించనున్నారు. ఆ మేరకు ఆ ఇద్దరు నేతలు కలిసి శనివారం ఉదయం హరీష్‌రావు నివాసం నుంచి జగిత్యాలకు బయలుదేరారు. వారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పార్టీ కీలక నాయకులతో సమావేశమై, సభ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. వేసవి కాలం కావడంతో వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కేటీఆర్ స్థానిక నేతలను కోరారు. సభ ప్రాంగణంలో తాగునీరు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అలాగే అత్యవసర సేవల కోసం మెడికల్ టీమ్‌ను కూడా ఉంచాలన్నారు.

# కళ్లలో కారం కొట్టి.. ఆపై గొంతు నులిమి ఐదేళ్ల చిన్నారి హత్య

- సఖ్యతకు అడ్డొస్తున్నాడనే ఘాతుకం
- కామారెడ్డిలో దారుణం
- నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**వాస్తవ తెలంగాణ :** కామారెడ్డిలో శ్రీరామ్‌నగర్ కాలనీలో శుక్రవారం రాత్రి దారుణం చోటు చేసుకుంది. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని ఐదేళ్ల చిన్నారిని హత్య చేశాడు.. ఓ కిరాతకుడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన లక్ష్మితో కొన్నేళ్ల క్రితం భర్త గొడవపడి వదిలి వెళ్లిపోయాడు. గత ఆరునెలలుగా లక్ష్మిస్థానికుడైన నర్సింహులుతో సహజీవనం చేస్తోంది. లక్ష్మికి శ్రావన్ అనే ఐదేళ్ల కుమారుడు ఉన్నాడు. ఈ నేపథ్యంలో వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని లక్ష్మి కుమారుడు శ్రావణ్‌ను హత్య చేయడానికి నర్సింహులు నిర్ణయం తీసుకున్నాడు. ఇంట్లో లక్ష్మి లేని సమయంలో నర్సింహులు ఆమె ఇంటికి వచ్చి శ్రావణ్ కళ్లలో కారం కొట్టి గొంతు నులిమి, కర్రతో శ్రావణ్ తలపై బాది నేలకేసి కొట్టి హత్య చేశాడు. కామారెడ్డి పోలీసులు లక్ష్మి, నర్సింహులను అదుపులోకి తీసుకున్నారు.

# సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో ఉచితంగా ఓటర్ కార్డు ఆబా కార్డు ఈశ్రామ్ కార్డు పంపిణీ



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ /..** సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ఉచిత దరఖాస్తు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ నీలిమ గారు ఆబా కార్డ్స్ ఈస్ట్రామ్ కార్డ్ ఓటర్ దరఖాస్తు లను పంపిణీ చేశారు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారికి ఎలాంటి రుసుము తీసుకోకుండా ఓటర్ కార్డు ఆబా కార్డు ఈశ్రామ్ కార్డు ఉచితంగా పంపిణీ చేయుచున్నామని అన్నారు ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలేమున్న తెలుసుకొని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కాడ నీవిశించే ప్రజలకు ఏ ఆపద వచ్చిన నన్ను సంప్రదించాల్సిందిగా సురేష్ గారు తెలిపారు. ముందు ముందు ఇంకా ఎన్నో భవిష్యత్తు కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు ఈ విధంగా మాట్లాడుతూ అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అందర్నీ. పిలుపునిచ్చారు కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి వంశీ బాలేష్ వేణుగోపాల్ శివాని పాల్గొన్నారు.

# ప్రజల నిర్ణయమే ఫైనల్..

## అమీన్పూర్ ఎస్టిపిని తరలిస్తాం లేదా రద్దు.. అవసరమైతే ముఖ్యమంత్రితో సైతం చర్చిస్తాము ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు పై ఎమ్మెల్యే జిఎంఆర్..





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లో ఏర్పాటు చేయదలచిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి ) ను తరలించడం లేదా రద్దు చేయడం జరుగుతుందని.. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్లో ఎస్ టి పి ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగు నీటి జలాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో.. మెజార్టీ ప్రజలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టిపిని తరలించడం లేదా రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అమీన్పూర్ లో ఎస్టీపీని ఏర్పాటు చేయడం జరగదని స్పష్టం చేశారు. అత్యంత అవసరమైతే ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసి నక్కవాగులోకి తరలించడం జరుగుతుందని తెలిపారు. పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్లాంట్ ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సిజిఎం పద్మజ, జిఎం సుబ్బారాయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# వెల్లుగుట్ట శ్రీ దుర్గ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం.. హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ వెలుగుటలోని శ్రీ దుర్గ మల్లికార్జున స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గా గొరిగే మల్లేష్ ,ధర్మకర్తలుగా తేజవత్ రాజు ,మారం దిలీప్ కుమార్ ,చెన్ రెడ్డి కృష్ణారెడ్డి ,రొండ్ల శ్రీకాంత్ రెడ్డి ,గుండు రాజు ,తేజావత్ జ్యోతి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో జూ శ్రీకాంత్ గారు, ఇన్స్పెక్టర్ ప్రణీత్ గారు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు విజయ్ కుమార్, లక్ష్మారెడ్డి,గణేష్ నాయక్, కిషన్ నాయక్,ఆగం రెడ్డి, ధర్మేందర్ నాయక్, శ్రీనివాస్ చారి, పవన్, మురళీకృష్ణ ముదిరాజు, సల్మాన్ బాబు, వాసు నాయక్, సుమన్, కురుమ సంఘం నాయకులు హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నాగారం డివిజన్ లో అంగన్వాడీ కేంద్రం లో 8వ పోషణ పక్వడా కార్యక్రమం..






**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో పోషణ పక్కాడా కార్యక్రమం డాక్టర్ కుమార్ సమక్షం లో అంగన్వాడీ టీచర్లు మరియు తల్లుల, పిల్లల సమక్షం జరిగింది. ఈ పోషణ పక్వడా ప్రాముఖ్యతను వివరిస్తూ తల్లులు పిల్లల సంరక్షణలో పోషక విలువలను గమనిస్తూ పిల్లకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారం ఇవ్వాలి. 1000 రోజుల పోషక పక్వాడ ప్రాముఖ్యతను తెలియచేశారు. తల్లులచే చేయించారు.అలాగే తల్లులు మంచి పోషక ఆహారం తీసుకొన్నట్లయితే పిల్లలకు పాలు తాగినా సమయం లో పిల్లలు బలంగా ఎదుగుతారు అని డాక్టర్లు తల్లులకు పోషక ఆహారం పై సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే ప్రతిజ్ఞా చేయించారు. ఈ కార్యక్రమం టి సి డి సి సూపర్ వైజర్ లు, అంజమ్మ, డాక్టర్ కుమార్,లో అంగన్వాడీ టీచర్లు స్వరూప, సునీతా, రజినీ,అనురాధ,మంజుషా, ఆశ వర్కర్లు సరిత, ఏ ఎన్ ఎం మాధవి , తల్లులు,పాల్గొన్నారు.

# ముబారక్పూర్ గ్రామంలో మురికి కాలవ గత నాలుగు సంవత్సరాలుగా ఫిర్యాదు చేసిన పట్టించుకోలేని గ్రామ సెక్యూరిటీ





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ముబారక్పూర్ ఏ గ్రామంలో చెందిన మురికి కాలువ గత నాలుగు సంవత్సరాల నుండి గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేసిన ఎటువంటి సమస్యలు తీసుకోలేదు గ్రామ సర్పంచి లేనందువలన గ్రామ సెక్యూరిటీ స్పందించలేదు అందుకే ఇప్పుడు గ్రామ సర్పంచ్ నవీన్ యాదవ్ తన సొంతగా నిర్ణయం తీసుకొని ఈ కార్యక్రమాలు గ్రామపంచాయతీ నుండి జెసిబి ద్వారా మురికి కాలువను తన సొంత ఖర్చుతో గ్రామానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నారు వాడు నెంబర్లు సర్పంచ్ వి ఆర్ ఎస్ నేతలు పాల్గొని నిర్వహిస్తున్నారు.



# కీసర సర్కిల్ డి సి వసంత అధ్వర్యం లో జవహరనగర్ లో డ్రైడే - ఫ్రైడే కార్యక్రమం..

## ----దోమల నియంత్రణ, తగు చర్యలు పై అవగాహన కార్యక్రమం.డి సి వసంత..






**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం 99 ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణ అవగాహన ఫ్రైడే డ్రైడే కార్యక్రమం కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ లో అంబేద్కర్ నగర్ డ్వాక్రా గ్రూప్ భవనం లో దోమకాటు వ్యాధులపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగినది.ఈ కార్యక్రమంలో డిఈ సంతోష్ ఏఈ లు అనిల్, భాస్కర్ తిరుపతి రాజు, శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సందీప్ , మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు,ఎంటమాలజీ సిబ్బంది సానిటేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రపంచ దేశాలకు.. గ్రీన్ చాలెంజ్ పాఠాలు

- జీఐసీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తాం
- కామన్‌వెల్త్ సెక్రటేరియట్‌తో మాజీ ఎంపీ సంతోష్‌కుమా
- లండన్‌లో పర్యావరణ పరిరక్షణపై బృందం భేటీ
- ఎక్స్‌లో వివరాలు తెలిపిన సంతోష్‌కుమార్







భారతదేశంలో పర్యావరణ విప్లవాన్ని సృష్టించిన 'గ్రీన్ ఇండియా చాలెంజ్' (జీఐసీ) పాఠాలు ప్రపంచ దేశాలకు బోధిస్తామని మాజీ ఎంపీ, ఇగ్నైటింగ్‌మైండ్స్ చైర్మన్ జోగినపల్లి సంతోష్‌కుమార్ తెలిపారు. 'వసుధైక కుటుంబం' అనే భావనతో భారత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తుందని, జీఐసీ మోడల్‌ను అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. పర్యావరణ పునరుద్ధరణలో ప్రజల భాగస్వామ్యమే తమ విజయ రహస్యమని చెప్పారు. లండన్‌లోని గ్లోబల్ సౌత్‌లోని కామన్‌వెల్త్ సెక్రటేరియట్‌లో సంతోష్‌కుమార నేతృత్వంలోని ప్రతినిధి బృందం అక్కడి ఉన్నతాధికారులతో సమావేశమైంది. వాతావరణ మార్పుల విభాగం సీనియర్ డైరెక్టర్ డాక్టర్ సురేశ్‌యాదవ్‌తో జరిగిన ఈ చర్చల్లో.. భారతదేశంలో విజయవంతమైన పర్యావరణ నమూనాలను గ్లోబల్ సౌత్ దేశాలకు (దక్షిణాది దేశాలు) విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించారు. 2011లో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో ప్రారంభమైన ఈ ఉద్యమం గడిచిన 15 ఏండ్ల లో అసాధారణ ఫలితాలను సాధించిందని సంతోష్‌కుమార్ వివరించారు.

## కార్బన్ క్రెడిట్స్‌పై చర్చ..

ఈ సమావేశంలో పర్యావరణ ఆర్థిక వ్యవస్థపై లోతైన చర్చ జరిగిందని సంతోష్‌కుమార్ ఎక్స్ వేదికగా తెలిపారు. ప్యారిస్ ఒప్పందంలోని ఆర్టికల్ 6.4 ప్రకారం కార్బన్ క్రెడిట్ వ్యవస్థలో భాగస్వామ్యంపై చర్చించామని, బ్లాక్‌చైన్ ఆధారిత 'భారత్ రీజెనరేషన్ ఇండెక్స్' ద్వారా ప్రాజెక్టుల ధ్రువీకరణకు గల అవకాశాలను పరిశీలించినట్టు తెలిపారు. సుందర్బన్ వంటి ప్రాంతాల్లో మాంగ్రోవ్ (మడ అడవుల) పెంపకాన్ని బ్లూ కార్బన్ ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. సమావేశంలో ఇగ్నైటింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు ఎం కరుణాకర్‌రెడ్డి, గ్రీన్ చాలెంజ్ సహ వ్యవస్థాపకుడు సంజీవల్ల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

వాస్తవ తెలంగాణ :

## అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ : న్యూస్** పటాన్‌చెరులోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ 18వ వార్షికోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతి నగర్‌లో గల శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాద్రి పృథ్వీరాజ్ ను సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ, గూడెం మధు, సంజీవ్ రెడ్డి , నర్రా భిక్షపతి ధనరాజ్ గౌడ్ , గుండమొల్ల రాజు , చందు , శంకర్, అంజి , నగేష్ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు మరియు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో కబ్రస్తాన్‌లో బోరుబావి వేయించిన -- 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ :న్యూస్** సదాశివపేటపట్టణంలోని పాత పెరుమాళ్ళ ఆలయ సమీపంలో జాతీయ రహదారి 65 వద్ద గల ముస్లిం సోదరులకు చెందిన కబ్రస్తాన్ ప్రాంగణంలో చాలా రోజుల నుండి నీటి సమస్య ఉందని, వారు పులిమామిడి రాజును కలిసి చెప్పిన వెంటనే కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు స్పందించి తనసొంత నిధులతో బోరుబావిని వేయించి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించారు. కబ్రస్తాన్‌కు వచ్చే ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా ఈ బోరు బావి ఉపయోగ పడుతుందన్నారు. ఈ నూతన బోరుబావి ఏర్పాటుతో ప్రస్తుతం అక్కడికి వచ్చే ప్రజలకు మంచి నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ సందర్భంగా స్థానికులు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు సేవాభావాన్ని అభినందిస్తూ, ప్రజల సమస్యలపై చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని వారిని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కబ్రస్తాన్ కమిటీ సభ్యులు అక్బర్ హుస్సేన్, మక్సుద్, మహమ్మద్ ఫయాజ్, సర్వర్, అన్వర్, పర్వేజ్, హాజీ పటేల్, హర్షద్, రఫీ, జబ్బార్ మరియు పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఆఫీస్ లో అగ్ని ప్రమాదాలపై అవగాహన ఫైర్ ఆఫీసర్ బిక్షపతి




**సదాశివపేట వాస్తవ తెలంగాణ : న్యూస్** అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శనివారం నాడు అగ్నిమాపక ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి ఆధ్వర్యంలో సదాశివపేటలోని న్యూ గ్యాస్ ఆఫీస్, మరియు గోదాములో అగ్ని ప్రమాదాలపై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ బిక్షపతి మాట్లాడుతూ ఆఫీసులో జూ2 (కార్బన్ దయాక్సైడ్) మరియు ఖఎఛ (డ్రై కెమికల్ పౌడర్) మంటలు ఆర్పడానికి ఈ పరికరాలు తప్పనిసరిగా ఉండాలని గ్యాస్ ఆఫీస్ యాజమాన్యానికి వివరించడం జరిగింది.అంతేగాక గ్యాస్ సిబ్బందికి గ్యాస్ కస్టమర్లకు కూడా ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్యాస్ కస్టమర్లకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రవికుమార్, శ్రీశైలం, సాయికుమార్, నవీన్ కుమార్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలే నా ఎజెండా

**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ :న్యూస్** ప్రజల సమస్యలే మా అజెండా ప్రతి వార్డును సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లడం కాంగ్రెస్ పార్టీ సంకల్పం మరియు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, నాణ్యమైన రహదారులు, సమగ్ర డ్రైనేజ్ వ్యవస్థ, పరిశుభ్రమైన పారిశుద్ధ్యం,ఇవన్నీ మా బాధ్యతగా తీసుకుంటున్నామని నర్సాపూర్ మున్సిపల్ పట్టణ రెండవ వార్డ్ కౌన్సిలర్ అంతారం సుధీర్ గౌడ్ అన్నారు. అలాగే వీధి లైటింగ్ బలోపేతం పట్టణ భద్రతా చర్యల పెంపు, నర్సాపూర్ మున్సిపల్ పట్టణంలో గల రెండవ వార్డ్ ప్రజలు నన్ను ఆశీర్వదించి ఎంచుకొని నాకు ఈ సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క అర్హులైన కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను అందించే వరకు నేను శ్రమిస్తానని ఆయన అన్నారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల నిజం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నానని మరియు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవితం ఇవ్వడం నా లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నాకు సహకరించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజ్ రెడ్డి. మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ కి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

# సైనిక్ పురి చౌరాస్తా లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తీన్మార్ మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం..

## – మల్లన్న నిర్విరామ పోరాటంతోనే కులగణన రిపోర్ట్ విడుదల : పనగట్ల చక్రపాణి గౌడ్





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన సర్వే వెనుక నిరంతరం పోరాటం చేసిన టిఆర్పీ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కి కృతజ్ఞతగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు పనగట్ల చక్రపాని గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యూత్ అధ్యక్షులు సింగం అరుణ్ పటేల్ మరియు మహిళా విభాగం అధ్యక్షురాలు నీరుడు షాలిని ల తో కలిసి సైనిక్ పురి చౌరస్తా వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు పనగట్ల చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ..ఈ తెలంగాణ రాష్ట్రములో తీన్మార్ మల్లన్న పోరాటంతో రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసిందని, చేసిన కులగణన రిపోర్టులో కులాల వారిగా తీసిన లెక్కలను ఇప్పటి వరకు ప్రజల ముందు బయటపెట్టకపోవడం సిగ్గుచేటని వారన్నారు. అందుకే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పలు మార్లు ప్రభుత్వాన్ని కులగణన రిపోర్టు బయట పెట్టాలని వివిధ మాధ్యమాల ద్వారా, శాసన మండలి లో ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రభుత్వాని మెడలు వంచి నేడు కులగనన రిపోర్ట్ ని బయట పెట్టి పబ్లిక్ డొమైన్ లో పెట్టేవరకు కొట్లాడి ఉద్యమించిన ఏకైక నాయకుడు తీన్మార్ మల్లన్న అని వారు అన్నారు. రానున్న రోజులలో తీన్మార్ మల్లన్న నాయకత్వంలో రాష్టంలో బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కార్యక్రమం లో ......జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి ప్రవీణ్, అప్పల అభిరామ్, కార్మిక విభాగం ఉపాధ్యక్షులు రచ్చలమల్ల లక్ష్మణ్,అనిల్, యూత్ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, కార్యదర్శి నర్సింగ్ , బాబు,సహాయ కార్యదర్శులు జి కృష్ణ, అధికార ప్రతినిధి మచ్చ పాండు, యువజన విభాగం అనూప్ , రాజశేఖర్ , శ్రీనాథ్, మురళి, ప్రవీణ్, సాయి కిరణ్ , మహిళా విభాగం నుండి నస్రిన్ సుల్తానా, సౌభాగ్య ,వనజ, సోషల్ మీడియా కన్వీనర్ మురళి ,డివిజన్ అధ్యక్షులు కాసుల నందం,నీల రమేష్, బిక్షపతి, రాజు, దిలీప్‌లి తదితరులకు పాల్గొని పాలాభిషేకం చేయడం జరిగింది.

# తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ కుమారుడి మృతి పట్ల ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంతాపం



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ :** తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ పెద్ద కుమారుడు అరవింద్ యాదవ్ 17-04-2026 న మరణించారు. ఈ విషాద వార్త తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బొబ్బిలిగామా గ్రామానికి వెళ్లి బీరయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అరవింద్ యాదవ్ మృతి పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

# అబ్దుల్ కలాం పార్కును సందర్శించిన మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ :న్యూస్** కే పి హెచ్ బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు 6వ ఫేస్ లోని అబ్దుల్ కలాం పార్కును సందర్శించారు.. ఈ సందర్భంగా లక్ష్మీ గణపతి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఓనర్ పైలా గణేష్ పార్కులో ఉన్న ఓపెన్ జిమ్ మెయింటెనెన్స్ కొరకు లక్ష రూపాయల చెక్కును మందడి శ్రీనివాసరావు చేతుల మీదుగా అసోసియేషన్ సభ్యులకు విరాళంగా అందించడం జరిగింది.. ఈ సందర్భంగా మందడి శ్రీనివాసరావు వారిని శాలువాతో సత్కరించారు.. అనంతరం మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. గత పది ఏళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్ ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దుకున్నామని.. నాడు నిర్మించుకున్న పార్కులు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ అభివృద్ధి అన్న ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. నిర్మించుకున్న పార్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని.. అందుకు ముందుకు వచ్చిన గణేష్ కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు...

# ఇంటికి చేరాలి..." అనే షార్ట్ ఫిల్మ్‌ను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ప్రారంభించారు

**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ : న్యూస్** రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు యువతలో



రహదారి భద్రతపై సరైన అవగాహన కల్పించడం లక్ష్యంగా, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "99 రోజుల కార్యక్రమం -- సురక్షిత ప్రయాణం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, 3.0 కింద రూపొందించిన "ఇంటికి చేరాలి..." అనే షార్ట్ ఫిల్మ్‌ను ఈ రోజు జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ షార్ట్ ఫిల్మ్ ద్వారా జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా ఎస్పీ గారు ప్రజలకు ముఖ్యంగా యువతకు ఒక స్పష్టమైన సందేశాన్ని అందించారు---హెల్మెట్ ధరించడం ఒక ఎంపిక కాదు... అది ప్రాణ రక్షణకు అవసరం.ప్రస్తుతం చాలా మంది యువత ట్రాఫిక్ నియమాలను నిర్లక్ష్యం చేస్తూ, పోలీస్ విధించే జరిమానాలను ప్రతికూలంగా భావిస్తున్నారు. అయితే, ఈ చిత్రం ద్వారా పోలీసులు విధించే జరిమానాలు శిక్ష కోసం కాకుండా, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తీసుకునే రక్షణ చర్యలేనని స్పష్టంగా తెలియజేయబడింది.ఈ వీడియో ముఖ్యంగా యువత ఆలోచన విధానంలో మార్పు తీసుకురావడం లక్ష్యంగా రూపొందించబడింది. ఒక చిన్న నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారి తీస్తుందని, హెల్మెట్ ధరించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని ఈ చిత్రం బలంగా తెలియజేస్తుంది.ఈ షార్ట్ ఫిల్మ్‌లో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బంది మరియు ఉమ్మడి జిల్లా చీ 6 స్టాఫ్ రిపోర్టర్ మధు స్వయంగా నటించి, సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు. కాన్సెప్ట్, స్క్రిప్ట్, ఎడిటింగ్ కూరపాటి సునీత రాకేష్ గారు చేయడం జరిగింది.జిల్లా ప్రజలందరూ, ముఖ్యంగా యువత, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి హెల్మెట్ ధరించడం ద్వారా సురక్షితంగా ఇంటికి చేరాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది

# నాగారం లో మహిళల రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ కూటమి వైఖరికి నిరసనగా నాగారం బిజెపి రాస్తా రోకో



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపు మేరకు పార్లమెంట్‌లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే కీలక బిల్లును బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టగా, కాంగ్రెస్ మరియు ఇండీ కూటమి పార్టీలు వ్యతిరేకించడంతో ఆ బిల్లు ఆమోద దశలోనే నిలిచిపోయిందని బీజేపీ నాయకులు విమర్శించారు. మహిళల సాధికారతకు అత్యంత కీలకమైన ఈ బిల్లును అడ్డుకోవడం పట్ల నిరసనగా, నాగారం బీజేపీ అధ్యక్షులు కొండ బోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో రాంపల్లి చౌరస్తా వద్ద రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ . మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి ఉద్దేశించిన ఈ బిల్లు దేశ రాజకీయ వ్యవస్థలో ఒక కీలక మైలురాయిగా నిలిచేదని అన్నారు. అయితే కాంగ్రెస్ మరియు దాని ఇండి కూటమి యొక్క మిత్రపక్షాలు రాజకీయ లాభనష్టాల దృష్ట్యా ఈ బిల్లును వ్యతిరేకించడం వల్ల అది ముందుకు సాగకుండా నిలిచిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మహిళలు దేశ జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ, చట్టసభల్లో వారికి తగిన స్థానం లభించకపోవడం ఒక పెద్ద లోపమని, ఈ బిల్లు ఆ లోటును భర్తీ చేసే దిశగా కీలక పాత్ర పోషించేదని పేర్కొన్నారు. బీజేపీ అధ్యక్షులు కొండా బోయిన నాగరాజు యాదవ్ మట్లాడుతూ..మహిళా బిల్లును కాంగ్రెస్ వాటి అనుబంధ పార్టీలు అడ్డుకోవడం వల్ల మహిళల రాజకీయ సాధికారత మరింత ఆలస్యమవుతుందని, సమాజ అభివృద్ధిపై కూడా దీని ప్రభావం పడుతుందని అన్నారు. అదేవిధంగా, మహిళల అభ్యున్నతికి అవసరమైన నిర్ణయాలను రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకోవడం సరైంది కాదని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళల హక్కులు, గౌరవం, సమాన అవకాశాల కోసం అందరూ ఏకమై నిలబడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ సెల్ కో కన్వీనర్, మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు గణపురం శ్యామ్ సుందర్ శర్మ, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు పోతంశెట్టి వెంకటేశ్వరరావు, మామిడి జంగా రెడ్డి,ఏనుగు




మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కర్ర వెంకటేశ్వరరావు, ఎలసాని నాగరాజ్ యాదవ్, వల్లల శ్రీనివాస్ గౌడ్, రామారం గిరి గౌడ్, కార్య దర్శులు సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, సీనియర్ నాయ కులు సూర్య శేఖర్ రెడ్డి జూపల్లి నరేష్, మాధవరావు, గుమ్మడి చంద్రా రెడ్డి, వెంకట చారి, వినయ్ రెడ్డి, రమాదేవి, కత్రోజు అశోక్, పవన్ పీసరి, కృష్ణా చారి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం మార్చేందుకు.. మోదీ కుట్ర

## అందుకే బిల్లులను అడ్డుకున్నాం



- మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ అమలుకు యత్నం
- చిన్న చిన్న సవరణలతో మహిళా బిల్లు మళ్లీ పెట్టండి
- సోమవారమే మళ్లీ మహిళా బిల్లు ఒక్కటే ప్రవేశపెట్టాలి
- ఇండి కూటమి మద్దతిస్తుంది.. దక్షిణాది సపోర్టు చేస్తుంది
- ఢిల్లీలో మీడియాతో స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

**వాస్తవ తెలంగాణ :** మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. ఢిల్లీలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు రేవంత్. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. కావాలనే వేర్వేరు బిల్లులను ఒకేసారి తెచ్చి.. మహిళా రిజర్వేషన్ బిల్లుకి లింక్ పెట్టడం తప్పుడు నిర్ణయం అని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం దళితులు, ఆదివాసీల రక్షణ కోసం నిలబడుతోందని అన్నారు. బీజేపీ మాత్రం అలా చెయ్యట్లేదన్నారు. దళితుల రక్షణను దూరం చెయ్యడానికి బీజేపీ యత్నిస్తోందని అన్నారు. ఈ కారణంగానే మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి 400 బదులుగా 240 సీట్లే ఇచ్చారని రేవంత్ అన్నారు. 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేసే వారని రేవంత్ ఆరోపించారు. దేశ ప్రజలు, విపక్షాలు ఏకమై.. లోక్ సభలో మోదీజీ నియంతృత్వాన్ని అడ్డుకున్నారు అని సీఎం అన్నారు.

### మహిళా బిల్లు మళ్లీ పెట్టండి..

మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురదజల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. సవరించిన మహిళా బిల్లును వచ్చే సోమవారం లోక్ సభలో ప్రవేశపెట్టాలని రేవంత్ డిమాండ్ చేశారు.. సవరణ చేసినట్లయితూ ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### యూపీ ఎన్నికలలోపు...

మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకోవాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు.

# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ :న్యూస్** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఓ సురేష్ , గృహ నిర్మాణ శాఖాధికారి మాణిక్యం, డిడబ్ల్యుఓ హేమ భార్గవి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# విఘ్నేశ్వర ఆలయ నిర్మాణానికి రూ.1,50,000 విరాళం - సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



**జిన్నారం వాస్తవ తెలంగాణ : న్యూస్** జిన్నారం పురపాలక సంఘం పరిధిలోని సోలక్‌పల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ విఘ్నేశ్వర ఆలయ నిర్మాణానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ. 1,50,000 విరాళం అందజేశారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. దైవాలయ నిర్మాణం పుణ్యకార్యంగా భావించి భక్తి భావంతో ఈ విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో విఘ్నేశ్వర స్వామి ఆలయం నిర్మాణం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శాంతవర్మరెడ్డి కృష్ణ గౌడ్, దాసరినరేందర్ రెడ్డి, కురుమ శేఖర్, వై.శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# డీలిమిటేషన్ బిల్, మహిళా బిల్ లలో లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ : న్యూస్** దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు పాదయాత్రలు చేస్తుంటే.. మోదీ, బీజేపీ ప్రభుత్వం ఇంట్లో కూర్చొని, దేవుడి పేరుతో ఓట్ల రాజకీయం చేస్తూ, అధికారం దక్కించుకుంటోంది.దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేస్తున్న మోడీని ఈ దేశ ప్రజలు మూడో సారి ప్రధాని పీఠంపై కూర్చోబెట్టారు. దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలని జనాల మధ్య తిరుగుతున్న రాహుల్ గాంధీని ప్రధానిని ఎందుకు చేయడం లేదని ఈ విషయం గురించి దేశ ప్రజలు ఆలోచించాల్సిన అవసరం వుంది టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.డీలిమిటేషన్ బిల్, మహిళా బిల్ లలో లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని ఐబీ నుంచి పాత బస్ స్టాండ్ వద్ద వున్న అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ. అనంతరం జగ్గారెడ్డి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ బిల్లు ప్రతులు దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. ఈ సందర్భంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ గ్రామాల నుంచి రాజధాని వరకు ఈ దేశ ప్రజలందరూ స్వేచ్ఛగా జీవించేలా అంబేద్కర్ హక్కులు కల్పించారు.కేంద్రంలో ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం.. ఈ దేశ ప్రజల హక్కులను కాలరాయాలని కుట్రలు చేస్తోంది అని జగ్గారెడ్డి అన్నారు. డీలిమిటేషన్ ఇష్టానుసారంగా చేస్తున్నారని, ఈ బిల్ పాస్ అయితే దేశం తీవ్రస్థాయిలో నష్టపోతుందని రాహుల్ గాంధీ చర్చ పెట్టారు. రానున్న ప్రమాదాన్ని ముందుగానే రాహుల్ గాంధీ గుర్తించారు. దేశ ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా మారకుండా ఉండేందుకు, బిజెపి సాగిస్తున్న పొలిటికల్ గేమ్ ను ఆపడానికి రాహుల్ గాంధీ పార్లమెంట్లో పోరాడుతున్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక, పార్లమెంటును కేవలం తాము ఎన్నికల్లో గెలిచేందుకు మాత్రమే వాడుకుంటోంది. ఈ దేశ ప్రజల జీవితాల గురించి, వారి భవిష్యత్తు గురించి, వారి సమస్యల పరిష్కారం గురించి పార్లమెంటులో చర్చించడానికి ప్రధాని మోడీ రెడీగా లేరు.దేశ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిరంతరం జనాల్లో ఉంటున్న రాహుల్ గాంధీని అడ్డుకునేందుకు మాత్రమే ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారు.జోడోయాత్ర, న్యాయ యాత్ర పేరిట వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ... దేశంలో సామాన్యులు పడుతున్న ఇబ్బందులను దగ్గర నుండి గమనించారు. వాటి పరిష్కారమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారు. ఒకప్పుడు పార్లమెంటులో సామాన్యుల గురించి చర్చించడానికి ఎంపీలందరికీ అవకాశం కల్పించేవారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దేశ ప్రజల సమస్యల గురించి మాట్లాడడానికి ఎంపీలకు అవకాశమే ఇవ్వడం లేదు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత బంగారం, పెట్రోలు, డీజీలు, ఎరువులు ఇలా అన్నింటి ధరలు పెరిగాయి. రైతులకు మేలు చేసే పథకాలు ఏవి అమలు కావడం లేదు. దేశ ప్రజలు ఈ విషయాలను గమనించాలి. దేశ ప్రజల హక్కులను కాపాడేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మనమందరం అండగా నిలవాలి.

# చిల్డ్రన్స్ క్లినిక్ ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ






**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ : న్యూస్** రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మియాపూర్ లోని మాధవ్ నగర్ లో ప్రణయ చిల్డ్రన్ క్లినిక్ ను ప్రారంభించారు. సందర్భంగా క్లినిక్ లో ఉన్న ఆధునిక ఎక్విప్మెంట్ ను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలలో మౌలిక వసతుల కల్పన కు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. హైదరాబాద్ నగరం హెల్త్ హబ్ గా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వ రంగంలో ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో సామాన్యుడికి అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు వైద్య సౌకర్యాలను బలోపేతం చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ ప్రణయ, డాక్టర్ కె.వి. తేజారెడ్డి లు పాల్గొన్నారు.

